క్లుప్తంగా

వేంకటేశ్వరస్వామి కల్యాణం


అన్నసమారాధనలో పాల్గొన్న గ్రంధి రవితేజ

వీరవాసరం: తోలేరు శివారు వెంకటాపురంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాల్లో బుధవారం అక్కడ పెద్ద ఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. ముందుగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తనయుడు రవితేజ, భోగిరెడ్డి శ్రీనివాసరావు, గూడూరు ఓంకార్, యింటి రాఘవేంద్ర, డీవీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

గుంతల పూడిక పనులు


కోమటిగుంట వెళ్లే ఆర్ అండ్ బీ రహదారి గుంతలు సరి చేస్తున్న దృశ్యం

కాళ్ల: గోతులమయమైన ఆర్ అండ్ బీ రహదారి గుంతలు పూడిక పనులు చేపట్టారు. కోమటిగుంట గ్రామం వెళ్లే ఆర్అండ్బీ రహదారి గోతులమయంగా మారింది. దీంతో ప్రయాణికులు, వాహదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులు తీర్చేందుకు సర్పంచ్ బోణం భాగ్యశ్రీ శివకుమార్ జేసీబీ ఏర్పాటు చేయించారు. దీంతో గుంతలు సరి చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నట్లు తెలిపారు. పనులను వైఎస్సార్సీపీ నేత బోనం శివకుమార్ పర్యవేక్షించారు.

దాతల సహకారం అభినందనీయం


విద్యార్థులను అభినందిస్తున్న కమిషనర్ శివరామకృష్ణ

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రతిభావంతులను ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు అభినందించడం మంచి పరిణామమని మున్సిపల్ కమిషనర్ ఎం.శివరామ కృష్ణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతిలో ప్రతిభ చాటిన 9 మంది విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణంలో దాతృత్వం ఎక్కువ అని, పేద విద్యార్థులకు చేయూతనివ్వడంలో దాతలు ముందుంటారని ఈ ఏడాది మున్సిపల్ హైస్కూల్లోని పదో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. దాతల దాతృత్వానికి విద్యార్థుల మంచి ఫలితాలే నిదర్శనమని కమిషనర్ అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 6 మున్సిపల్ హైస్కూల్లో 9 మంది విద్యార్థులు విశేష ప్రతిభ చాటారని అన్నారు. వారికి అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బహుమతులు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, ప్రదానోపాధ్యాయుడు కే వెంకటరావు, పి.బి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలలో వేసిన సామగ్రిని తొలగించాలి


కాళ్లకూరు మండల పరిషత్ పాఠశాలలో వేసిన ఇటుకలు

కాళ్ల: పాఠశాల భవనంలో అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తి వేసిన సామగ్రిని వెంటనే తొలగించాలని కాళ్లకూరు సర్పంచ్ సాదు శ్రీదేవి, ఉప సర్పంచ్ నడింపల్లి ప్రదీప్ రాజు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పి.వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు బుధవారం విలేకరులతో మాట్లాడారు. కాళ్లకూరులో వెంకటాపురం పరిధిలో మండల పరిషత్ పాఠశాల శిథిలావస్థకు చేరిందన్నారు. ప్రమాదకరంగా ఉండటంతో ఎవరు ఏ విధంగానో ఉపయోగించకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పాఠశాల భవనంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటిని నిర్మించుకునేందుకు ఇటుకలు వేశారని ఆరోపించారు. దీనిపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేసి విద్యాశాఖ, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారని. అయినా ఎలాంటి స్పందన లేదన్నారు. పాఠశాల వద్ద ఉన్న ఇటుకలను తొలగించాలని డిమాండ్ చేశారు.

నిప్పుల కొలిమిలా భీమవరం

- గత వారం రోజులుగా వడగాల్పులు
- ఉదయం 8 నుంచే భానుడి ప్రతాపం

భీమవరం(ప్రకాశం చౌక్): గత వారం రోజులగా భానుడు తన ప్రతాపం చూపించడంతో వడగాల్పులకు భీమవరం పట్టణంలోని జనం విలావిల్లాడుతున్నారు. ఉదయం 8 గంటలకే ఎండ తీవ్రత ప్రారంభమై క్రమేపి పెరిగి మధ్యాహ్నం కల్లా 40 డిగ్రీలు దాటుతుంది. దాంతో పట్టణంలో వాతావరణం నిప్పుల కొలిమిని తలపిస్తుంది. ఎండలో పనులు చేసేవారు, ప్రయాణం చేసేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగలు, రాత్రి ఉక్కపోత ఉండడంతో వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజుల నుంచి కూడా భీమవరం పట్టణంలో 40 నుంచి 41 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఉదయం 10 గంటలకు రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండ నుంచి ఉపశమనం కోసం జనం కొబ్బరినీళ్లు, మజ్జిగ, శీతలపానీయాలు తీసుకుంటున్నారు.

పెరుగుతున్న విద్యుత్ వినియోగం

ఎండ తీవ్రత, ఉక్కపోతను తట్టుకోవడానికి రాత్రీ పగలు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్‌లు వాడడం వల్ల విద్యుత్ వినియోగం బాగా పెరుగుతుంది. దాంతో విద్యుత్ బిల్లులు 50 శాతంపైగా వస్తున్నాయి. ఏసీలు, కూలర్లకు డిమాండ్ ఏర్పడడంతో వాటి ధరలు బాగా పెరిగాయి.

వడదెబ్బ తగిలితే ఏం చేయాలి

ఎండలో ప్రయాణం చేసే వారు లేదా పనులు చేసే వారికి వడదెబ్బ తగిలితే వెంటనే నీడ ప్రదేశానికి చేర్చి గాలి తగిలేలా చూడాలి. వారి ముఖాన్ని కడిగి మంచినీళ్ల పట్టించాలి. శరీరాన్ని తడిగుడ్డతో తుడవాలి, అనంతరం దగ్గరలోని ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్యులకు చూపించాలి.

వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి భీమవరం ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ ఎం.వీరాస్వామి వివరించారు.

- ఎండలో ప్రయాణించే సమయంలో తలకు టవల్ లేదా టోపీ పెట్టుకోవాలి
- మద్యం సేవించి ఎండలో ప్రయాణం చేయరాదు, పనులు చేయకూడదు
- శాకాహారం ఎక్కువగా తీసుకోవాలి
- శీతలపానీయాలు కాకుండా మంచినీళ్ల, మజ్జిగ, కొబ్బరి, బార్లీ నీళ్ల తీసుకోవాలి.
- వృద్ధులు, పిల్లలు, గుండె, శ్వాసకోశ ఇబ్బందులు ఉన్నవారు ఎండలో తిరగకుండా చూసుకోవాలి


ఎండకు దెబ్బకు నిర్మానుష్యంగా భీమవరంలోని మారుతీ టాకీస్ సెంటర్ రోడ్డు



వేడి గాలుల నుంచి రక్షణ కోసం

ఉండిలో పోక్సో కేసు నమోదు

ఉండి: బాలికను వేధిస్తున్న ఘటనలో ఓ యువకుడిపై ఉండి పోలీసులు పోక్సో కేసు నమోదు చేసారు. వివరాలిలా ఉన్నాయి. ఎన్నార్పీ అగ్రహారం గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలికను ఉండికి చెందిన ఓ యువకుడు వేధిస్తుండటంతో బాలిక సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే గంగాధరరావు బుధవారం చెప్పారు.

దాడి ఘటనలో కేసు నమోదు

ఉండి: మహిళపై దౌర్జన్యం చేసిన ఘటనలో పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉండి మండలం కోలమూరుకు చెందిన పాల దుర్గ అనే మహిళ స్థానికంగా ఉన్న వినాయకుడి గుడి వద్ద టిఫిన్ బండి పెట్టుకుని చిరువ్యాపారం చేస్తుంది. గుడి నిర్వహణ భాధ్యతలు చూసే గాజుల కృష్ణమూర్తి ఆర్అండ్బీ స్థలంలో ఓ మొక్క నాటాడు. వ్యాపారానికి ఆటంకంగా ఉందని ఆ మొక్కను దుర్గ తొలగించారు. దీంతో దుర్గపై కృష్ణమూర్తి దాడి చేయడంతో ఆమె బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై కే గంగాధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్సాహంగా 'సాక్షి' చెస్ శిక్షణా తరగతులు

సాక్షి మీడియా ఆధ్వర్యంలో భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆదిత్యా కళావేదికపై నిర్వహించిన చెస్ ఉచిత శిక్షణలో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణలో పట్టణంలోని పలుప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడాకారులకు కోచ్ మాదాసు కిషోర్ చెస్‌లో మెలకువలు వివరించారు. చెస్ బోర్డుపై ఏవిధంగా ఎత్తులు వేయాలో వివరిస్తూ ఓపెనింగ్, మిడిల్‌గేమ్, ఎండ్‌గేమ్ ఏ విధంగా ఆడాలి, టోర్నమెంట్‌లో పాల్గొంటే ఎలా సిద్ధం కావాలో వివరించారు. క్రీడాకారుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు శిక్షణా శిబిరానికి దగ్గరుండి తీసుకురావడం విశేషం.
సాక్షి, భీమవరం


భీమవరంలో సాక్షి నిర్వహించిన చెస్ శిక్షణా తరగతుల్లో పాల్గొన్న క్రీడాకారులు

మరిన్ని మెలకువలు నేర్చుకున్నా


సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన చెస్ శిక్షణా తరగతుల్లో మరిన్ని మెలకువలు నేర్చుకున్నాను. ఇప్పటికే చెస్‌లో శిక్షణ పొందినప్పటికీ మూడు రోజులపాటు ఇచ్చిన శిక్షణలో కోచ్ అన్ని వివరంగా చెప్పడం ఎంతో ఉపయోగకరంగా ఉంది.
అడబాల కార్తికేయ, 7వ తరగతి

చెస్‌లో శిక్షణ మేధస్సుకు పదును


చెస్ క్రీడ ద్వారా మేధస్సుకు పదును పెట్టుకోవచ్చని మా నాన్న చెప్పడంతో చెస్ క్రీడ పట్ల ఆసక్తి కలిగింది. ఇప్పటికే ప్రత్యేకంగా చెస్‌లో శిక్షణ పొందుతున్న ఒకేసారి ఎక్కువ మంది క్రీడాకారులతో కలిసి శిక్షణ తీసుకోవడం మంచి అనుభూతి కలిగించింది.
వి సౌరవ్‌వర్మ, 3వ తరగతి

సెలవురోజుల్లో శిక్షణ ఉపయోగకరం


స్కూల్ సెలవు రోజుల్లో ఇలాంటి శిక్షణా తరగతులు నిర్వహించడం క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరం. సాక్షి ఆధ్వర్యంలో శిక్షణ అంటే ఆనందంతో క్లాసులకు హాజరయ్యా.
జవ్వాది సాత్విక్, 6వ తరగతి

శిక్షణా శిబిరాల ద్వారా కొత్త స్నేహితులు


సాక్షి మీడియా సంస్థ ద్వారా నిర్వహించిన చెస్ శిక్షణలో కొంతమంది కొత్త స్నేహితులు ఏర్పడ్డారు. కోచ్ ఇచ్చే శిక్షణతోపాటు తోటి క్రీడాకారులతో మాట్లాడడం ద్వారా మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిసాయి.
వి.రేష్మా, 4వ తరగతి

మరిన్ని శిబిరాలు నిర్వహించాలి


వేసవిలో ఇలాంటి శిక్షణా శిబిరాలు క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. సెలవుల్లో రోజంతా ఆటపాటలతోనే గడపకుండా కొంత సమయం క్రీడలకు కేటాయించడం వల్ల ఎన్నో ఉపయోగాలుంటాయి.
మాదాసు సత్యనారాయణ, 8వ తరగతి

ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు


సాక్షి మీడియా ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించిన చెస్ ఉచిత శిక్షణలో బాలలు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. వారికి చెస్ ఆటలో ప్రారంభం మిడిల్‌గేమ్, ఎండ్ గేమ్ ఎలా ఆడాలో నేర్పించాం. అంతేగాకుండా చెస్ టోర్నమెంట్ల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించా. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ చెస్‌పై మక్కువతో బాలలు క్రమం తప్పకుండా హాజరయ్యారు.
మాదాసు కిషోర్, చెస్ కోచ్, భీమవరం

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి


మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణ శివారు ప్రాంతాలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పక్కా ప్రణాళికతో నీటి సరఫరా జరగాలని కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ చాంబర్‌లో భీమవరం అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాష్ నగర్, దుర్గాపురం, బీసీ కాలనీ, రాయలం, తదితర ప్రాంతాల ప్రజలకు వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. ప్రాంతాల వారీగా జనాభా ప్రాతిపదికన నీటి సరఫరా లెక్కించి అందుకు తగినన్ని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలన్నారు. ట్రేడ్ లైసెన్స్‌ల రెన్యువల్స్, కొత్తవి జారీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డ్రైనేజ్ నిర్మాణాలకు ప్రణాళికను రూపొందించి సమర్పించాలన్నారు. లోసరి రోడ్డు లోని చిన్న వంతెన కల్వర్టు పక్కన పెద్ద ఎత్తున చెత్తను డంపు చేస్తున్నారని దాన్ని తొలగించి చైల్డ్ లింక్ మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ దేవరకొండ అఖిల, మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ, జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి ఆర్.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
Bank of Maharashtra
విజయవాడ బ్రాంచ్
11-25-18, సింగరాజు వారివీధి, కె.టి.రోడ్డు, విజయవాడ-520001
ఈ-మెయిల్: bom396@mahabank.co.in ఫోన్: 0866-2560727, 2569649
AV16/SARFAESI/2023-24 తేది : 11-05-2023
(రూల్ 8 (1)) స్వాధీనత ప్రకటన
ప్రదేశం : విజయవాడ
తేది : 11.05.2023

ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వైపే


వేంద్రలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, చిత్రంలో ఎంపీపీ చంటి రాజు

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: వేంద్ర గ్రామం ఇప్పుడు జగనన్న పథకాలతో పూర్తిగా వైఎస్సార్‌సీపీ వైపు మారిపోయిందని డీసీసీబీ చైర్మన్ పీవీల్ నరసింహరాజు స్పష్టం చేశారు. బుదవారం ఆయన వేంద్రలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగనన్న ఇప్పటికే ఎన్నికల హామీలన్నీ అమలు చేశారని అన్నారు. ఇంకా ఎవరైనా అర్హత వుండి మిగిలిపోతే వారు కూడా ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ప్రతి కుటుంబం ఏదో ఒక పథకంతో లబ్ధి పొందామని, పిల్లాపాపలతో సంతోషంగా ఉన్నామని పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉండి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్తుంటే తమ ఓటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కేనని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇక్కడ పీవీఎల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని ముఖ్యమంత్రి జగన్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలోఎంపీపీ భూపతి రాజు చంటిరాజు, సర్పంచ్ కడలి నాగేశ్వరి, ఉప సర్పంచ్ భూపతి రాజు సుబ్బరాజు, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు, గోపాలపురం నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు దాసరి కిరణ్ కుమార్, కే వెంకటేశ్వరరావు, సానబోయిన వేణు, వేగి రమణ, నేలపాటి రాజబాబు, బుడితి నాగరాజు, వీరబాబు, వెంకటేశ్వరరావు, దేవరాజ్, జాన్, కే రాంబాబు, వర్మ, దావాల శ్రీను, పెన్మత్స శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు దేవుడి ఆశీస్సులు

ఉండి: ప్రజలకు మంచి చేసేందుకు ఆ దేవుడి ఆశీస్సులు ఎప్పుడూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఉంటాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. బుధవారం ఉండి మండలం పాందువ్వ క్రైస్ట్ లూథరన్ చర్చ్ ప్రతిష్ఠ కార్యక్రమానికి పీవీఎల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఈఎల్‌సీ అధ్యక్షుడు ఫ్రెడ్రిక్ పరదేశిబాబు, జిల్లా అధ్యక్షుడు రెవరెండ్ బీ ఆనందకుమార్, పేరిష్ పాస్టర్ రెవరెండ్ ఎం.చింతారావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి పీవీఎల్‌కు ఆశీస్సులు అందజేశారు. అనంతరం సంఘ ప్రతినిధులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ అందరికీ మంచి చేయడం యేసుప్రభువు బోధనల్లో ముఖ్య ఉద్దేశమని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో కులమతాలకు అతీతంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరిట ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజలందరికీ అన్ని సామాజికవర్గాల వారికి మంచి చేస్తున్నారని


పాందువ్వ లూథరన్ చర్చ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

రాబోయే రోజుల్లో ఆ ప్రభువు చల్లని దీవెనలు ముఖ్యమంత్రిపై ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లూరి రాంబాబు రాజు, ,గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి గొంతే హరీష్, పెల్లూరి అప్పన్న, పెల్లూరి సుబ్రహ్మణ్యం, గొల్లిపల్లి పోతురాజు, గొల్లిపల్లి యేసు, బొర్రా దానియేలు, యాళ్ళ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు తాడేరు, బేతపూడిలో గ్రంధి పర్యటన

భీమవరం అర్బన్: భీమవరం మండలం తాడేరులో గురువారం ఉదయం రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, బేతపూడిలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు బుధవారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ఆర్బీకేల్లోనే ధాన్యం విక్రయించాలి

భీమవరం అర్బన్: దాళ్వా ధాన్యం ఆర్‌బీకే సెంటర్లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ సూచించారు. భీమవరంలోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ.. మండలంలో 8 వేల 700 ఎకరాలలో దాళ్వా సాగు చేపట్టగా ఇప్పటివరకు సుమారు 6 వేల 500 ఎకరాలలో ధాన్యం మాసూళ్ల జరిగాయన్నారు. 6 వేల ఎకరాలకు సంబంధించి ధాన్యాన్ని ఆర్‌బీకే సెంటర్లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేశామన్నారు. తాడేరు, బేతపూడి, తుందుర్రు గ్రామాలలో దాళ్వా మాసూళ్ల నత్తనడకన సాగుతున్నాయని త్వరితగతిన పూర్తి చేసి ఒబ్బిడైన ధాన్యాన్ని ఆర్‌బీకే సెంటర్లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని సూచించారు.

ఏటిగట్టు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

నరసాపురం: నరసాపురం ఏటిగట్టును శాశ్వత ప్రాతిపదికన పటిష్టపరిచే పనులు సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు. సుమారు రూ.30 కోట్లుతో పట్టంలోని గోదావరి గట్టు మధవాయిపాలెం వద్ద చేపట్టిన ఏటిగట్టు పటిష్ట పనులను బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ గత ఏడాది వరదల సమయంలో పొన్నపల్లి వద్ద వరద ఉధృతికి భయానక వాతావరణం నెలకొందని చెప్పారు. ప్రభుత్వం తక్షణం స్పందించి రూ.56 లక్షలు తాత్కాలిక మరమ్మతులకు విడుదల చేసిందన్నారు. మళ్లీ ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రత్యేక చొరవతో ఏటిగట్టు శాశ్వత పటిష్టతకు రూ.27 కోట్లతో కొద్దిరోజుల క్రితం పనులు ప్రారంభించినట్టు చెప్పారు. మళ్లీ వర్షాకాలం నాటికి పనులు పూర్తి కావాలన్నారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి మాట్లాడుతూ పనులు పూర్తయితే మాటిమాటికి వరద ముంపు సమస్య గోదావరి పరీవాహక ప్రాంతం పొడవునా ఉండదన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కన్జర్వెన్సీ ఏఈ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ విక్రయ వ్యాపారస్తులపై అధికారుల దాడులు

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై మునిసిపల్ అధికారులు గట్టి చర్యలు చేపట్టారు. బుధవారం మునిసిపల్ శానిటరీ అధికారులు పట్టణంలో పలు వ్యాపార సంస్థల వద్దకు వెళ్లి తనిఖీలు చేయగా ప్లాస్టిక్ విక్రయిస్తున్న వ్యాపారస్తుల నుంచి పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ (గ్లాసులు, కవర్లు) మెటీరియల్ అంతటినీ స్వాధీనం చేసుకుని ట్రాక్టర్‌లో మునిసిపల్ కార్యాలయానికి తరలించారు. హానికరమైన ప్లాస్టిక్ దొరికిన ప్రతీ వ్యాపారస్తులతో ఫైన్లు కట్టించుకున్నారు. మరోసారి హానికరమైన ప్లాస్టిక్ మెటీరియల్స్ అమ్మితే ఫైన్‌లతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తులను హెచ్చరించారు. పట్టణంలో ఓ వ్యాపారస్తుడు గోడౌన్‌లో భారీ ఎత్తున ప్లాస్టిక్ మెటీరియల్ నిల్వ పెట్టినట్లు సమాచారం తెలుసుకున్న మునిసిపల్ శానిటరీ అధికారులు అక్కడకు వెళ్లి పరిశీలించారు. సంబంధించిన వ్యాపారిని గోడౌన్ తాళాలు తీసుకువచ్చి తెరవాలని కోరగా ఆ వ్యాపారస్తుడు గోడౌన్ తెరవకపోవడంతో అధికారులు చేసేది లేక వెనుదిరిగి వచ్చినట్లు తెలిపారు.

ఇంటర్ సెట్‌లో 54 మందికి సీట్లు

తాడేపల్లిగూడెం రూరల్: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకులం, కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు నిర్వహించిన ఇంటర్ సెట్ పరీక్షలో 54మందికి ఫస్ట్ లిస్ట్‌లో సీట్లు వచ్చాయని పెదతాడేపల్లి గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ బి.రాజారావు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమవరం డివిజన్
90102 23729
Office mail : tpgadvt@gmail.com